# శ్రీవిశ్వావసుకు ఘన స్వాగతం



**అలంపూరునవభూమి:-** జోగుళాంబ గద్వాల జిల్లాలో ఆదివారం విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సరానికి జిల్లా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. షడ్రుచుల ఉగాది పచ్చడి, భక్ష్యాలను ఆరగించారు. ఆలయాల్లో పూజలుచేశారు. రైతులు బసవన్నలకు కాడి కట్టి గ్రామ దేవతల ఆలయాల ముందు పూజలు చేశారు. వాటికి భక్ష్యాలు తినిపించారు. పలుచోట్ల రైతులు వేకువజామున తమ పంట పొలాలకు వెళ్లి నాగళ్లతో పొలం దున్ని పశువుల కాడికి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని వరుణ దేవున్ని వేడుకున్నారు. సాయంత్రం పురోహితులు పంచాంగ పఠనం నిర్వహించారు. దక్షిణకాశీ అలంపూరు శక్తిపీఠంలో జోగుళాంబ అమ్మవారు, బాలబ్రహ్మేశ్వరస్వామికి భక్తులు పూజలు చేశారు. అధిక సంఖ్యలో తరలిరావడంతో క్యూలైన్‌లలో రద్దీ నెలకొంది. అలాగే మండల వ్యాప్తంగా గ్రామాల్లో పంచాంగ పఠనం చేశారు.

## మహబూబ్‌నగర్ జిల్లాలో భక్తిశ్రద్ధలతో

# రంజాన్ వేడుకలు

**ధన్వాడ నవభూమి:-** ముస్లిముల పవిత్ర రంజాన్ పండుగను మహబూబ్‌నగర్ జిల్లాలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లాలోని ఊట్కూర్, మక్తల్, ధన్వాడ మండలాల్లో జరిగిన వేడుకల్లో ముస్లిం సోదరులు ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరి కొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ఈ ఏడాది సైతం ఆ అల్లా చల్లని దీవెనలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో దేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు కొనసాగించిన వారు అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. పీఏసీసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు సూర్య ప్రకాష్ రెడ్డి, అరవింద్ కుమార్, మాజీ ఎంపీపీ లక్ష్మి, నాయకులు నారాయణరెడ్డి, జనార్దన్ రెడ్డి, మోహన్ రెడ్డి, దుర్గం శ్రీనివాసులు, యజ్ఞేశ్వర రెడ్డి, శివ రామరాజు, లింగం, యజ్ఞ దత్తు తదితరులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మక్తల్ : మక్తల్ ఈద్గా వద్ద మైనార్టీ సోదరులకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ముస్లిం సోదరులు, తదితరులు ఉన్నారు. ధన్వాడలో..మండల కేంద్రమైన ధన్వాడతో పాటు కిష్టాపూర్, కొండాపూర్, గోటుర్ గ్రామాలలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. మైనారిటీలు పాతపల్లి ఈద్గా దగ్గరకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీల సంక్షేమ కృషి చేసిన నాయకులను సన్మానించారు. అనంతరం అఖిలపక్ష నాయకులు చేరుకొని మైనార్టీలకు ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు గంజిగొట్ ఖయ్యూం, నాయకులు బాలకృష్ణ, నరహరి, శివకుమార్, సత్యరెడ్డి, మల్లేష్ గౌడ్, కొండారెడ్డి, శాంతి కుమార్, రెహ్మాన్ ఖాన్, తాజుద్దీన్, డీలర్ బాబా ఇంతియాజుద్దీన్, రఫీ యుద్దీన్, ఇక్బాల్ ఖాన్, నూర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.






నవభూమి
జిల్లా అనుబంధం
01 ఏప్రిల్ ,2025మంగళవారం | పేజీలు:9
www.epaper.navabhoomi.in


## దేవుడి దర్శనానికి వచ్చిన మహిళపై

# లైంగిక దాడులు

◆కామాంధులను కఠినంగా శిక్షించాలి

◆ఊరుకొండ బిజెపి మండల రాజేందర్ గౌడ్



**కల్వకుర్తి ఊర్కొండ మార్చ్ 31 వార్త మిర్రర్ ప్రతినిధి:-** ఊర్కొండ మండలం ఊర్కొండ పేట హనుమాన్ దేవాలయనికి దర్శనానికి వచ్చినటువంటి యువతి పై శనివారం రాత్రి కొందరు యువకులు లైంగిక దాడికి పాల్పడిన ఘటన దురదృష్టకరం ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని బిజెపి ఊర్కొండ మండల అధ్యక్షులు కోరారు. అదేవిధంగా ఈ సంఘటన పై పార్టీ నాయకులు మాట్లాడుతూ బిజెపి పార్టీ పూర్తిగా ఇలాంటి సంఘటనలు ఖండిస్తుందని భారతీయ జనతా పార్టీ విచారణ వ్యక్తం చేస్తుంది. ఈ అమానవీయ సంఘటనకు బాధ్యులను గుర్తించి నిష్పక్షపాతంగా ఎంతటి వారినైనా విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ బందోబస్తును ఏర్పాటు చేసి నిఘా కఠిన తరం చేయాల్సిందిగా భారతీయ జనతా పార్టీ కోరుచున్నదిఆలయ పవిత్రతను కాపాడాలని ఆలయకమిటీ మౌలిక వసతులను కల్పించాలని వచ్చే భక్తులకు తగిన రక్షణ మరియు సదుపాయాలను కల్పించాలనిఅడుగడుగునా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని బాధితురాలికి తగిన న్యాయం చేయాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమావేశంలోజిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి,మండల అధ్యక్షులు కే రాజేందర్ గౌడ్,జర్నల్ సెక్రెటరీలు పరశురాం బ్రహ్మచారి,ఉపాధ్యక్షులు శివ, మరియు కొమ్ము శ్రీను,లక్ష్మణ్ గౌడ్,మల్లేష్,కిట్టు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఊరుకొండలో మహిళని కాటేసిన కామాంధులు



## స్థానిక నాయకులతో సభా స్థలిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

### హరీష్ రావు పాల్గొనున్న సభను విజయవంతం చేయాలి: మాజీ జడ్పిటిసి దసరత్ నాయక్







**కలకొండపల్లి,మార్చి 31,నవభూమి:-** ఏప్రిల్ 2న కడ్తాల్ మండలానికి మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు రానున్న సందర్భంలో సోమవారం సరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని బోయిన్ గుట్ట తండాలో సభా స్థలాన్ని మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావు రాకను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నియోజకవర్గం నుండి ప్రతి కార్యకర్త ముందుకు వచ్చి సభను విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ పి ఎస్ ఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి మాజీ సర్పంచులు నరసింహ గౌడ్ యాదయ్య రవీందర్ రెడ్డి హరిచంద్ నాయక్ భాగ్యమ్మ జంగయ్య మాజీ ఎంపిటిసిలు లచ్చి రామ్ నాయక్ ప్రియా రమేష్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య నాయకులు రామకృష్ణ జంగయ్య శ్రీను అంజి సోమ్లా బాబూజీ రాజేష్ వినోద్ గోపాల్ వెంకటయ్య రాజు పర్వతాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

### ఊరుకొండ పేట ఘటన అత్యంత బాధాకరం

### బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**ఊరుకొండ,మార్చి 31,నవభూమి :-** నాగర్ కర్నూల్ జిల్లా : జడ్చర్ల నియోజకవర్గం ఊరుకొండ మండలం లోని ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరగడం అత్యంత బాధాకరమైన విషయం అని బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆలయాల వద్ద కూడా మహిళల కు రక్షణ లేకుండా పోతుందని బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయాల వద్ద గట్టి పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ఘటనపై నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిందితులకు తగిన శిక్ష పడేలా చూడాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఊరుకొండలో మహిళని

# కాటేసిన కామాంధులు

- ఊరుకొండ అత్యాచార ఘటనల్లో వెలుగు చూసిన సంచలన విషయాలు
- మద్యం తాగుతూ రాత్రంతా అఘాయిత్యానికి పాల్పడిన కామాంధులు
- పోలీసుల అదుపులో ఆరు మంది యువకులు, పరారీలో మరో ఇద్దరు
- మహిళపై ఎనిమిది మంది యువకుల గ్యాంగ్ రేప్
- మానవత్వం మరిచిన దుర్మార్గులు



**ఊరుకొండ,మార్చి31,నవభూమి:-** ఊరుకొండలో శనివారం రాత్రి జరిగిన గ్యాంగ్ రేప్ ఘటనలో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. స్నేహితుడితో ఉన్న మహిళను గమనించిన కామాంధులు యువకుడిపై దాడి చేసి బంధించి ఆమెపై రాత్రంతా అత్యాచారానికి పాల్పడ్డారు. అంతేకాదు.. కామాంధుల చేతిలో నలిగి, అలిసిపోయిన ఆమె.. దాహం వేస్తుందంటే నోట్లో మూత్రం పోసి మరీ అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఇంతటి దారుణానికి పాల్పడిన ఈ కేసు పోలీసులకు సవాలుగా మారింది. విశ్వాసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చెట్టు చాటున మిత్రుడితో కలిసి ఉండగా..ఓ మహిళ ఊరుకొండ పేటలో జరుగుతున్న వేడుకలకు తన సహచరునితో కలిసి వెళ్లి తిరిగి వస్తూ సమీపంలో ఉన్న చెట్టు చాటున మాట్లాడుకుంటున్నారు. ఆలయంలో పనిచేసే యువకుడు అటుగా వెళ్తూ ఆ ఇద్దరిని గమనించాడు. వెంటనే అతడు తన మిత్రులకు ఫోన్ చేసి ఇక్కడ జంట ఉన్నారంటూ సమాచారం ఇచ్చాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న 8 మంది యువకులు సంఘటన స్థలానికి చేరుకొని ఆ మహిళతోపాటు ఆమె సహచరునితో వాదనకు దిగారు. ఆపై యువకుడిపై దాడి చేసి, అతని షర్ట్ విప్పి చెట్టుకు కట్టేశారు. ఆ తర్వాత మహిళపై 8 మంది కలిసి సామూహిక అత్యాచారం చేసినట్టు సమాచారం. మూత్రంతో గొంతు తడిపి..మద్యం తాగుతూ అత్యాచారానికి పాల్పడిన కామాంధులు అంతటితో ఆగకుండా మరో యువకుడికి ఫోన్ చేసి ఇంకా మందు తేవాలని ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించారు. మళ్లీ మద్యం సేవిస్తూ తెల్లవారుజామున 4 గంటల వరకు వరుసబెట్టి ఒకరి తర్వాత ఒకరు లైంగిక దాడి చేశారు. గంటల తరబడి వారి చేతిలో హింసకు గురైన ఆ మహిళ అలిసిపోయి దాహం వేస్తోంది.. కొన్నిమంచి నీళ్లు ఇవ్వండి అని వేడుకుంది. అయినా కనికరించని దుర్మార్గులు ఆమె నోట్లో మూత్రం పోసి క్రూరంగా వ్యవహరించినట్లు"మద్యం తాగుతూ అత్యాచారానికి పాల్పడిన కామాంధులు అంతటితో ఆగకుండా మరో యువకుడికి ఫోన్ చేసి ఇంకా మందు తేవాలని ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించారు. మళ్లీ మద్యం సేవిస్తూ తెల్లవారుజామున 4 గంటల వరకు వరుసబెట్టి ఒకరి తర్వాత ఒకరు లైంగిక దాడి చేశారు. గంటల తరబడి వారి చేతిలో హింసకు గురైన ఆ మహిళ అలిసిపోయి దాహం వేస్తోంది.. కొన్నిమంచి నీళ్లు ఇవ్వండి అని వేడుకుంది. అయినా కనికరించని దుర్మార్గులు ఆమె నోట్లో మూత్రం పోసి క్రూరంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. అత్యాచారానికి ఒడిగట్టిన కామాంధులు అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత ఆ మహిళ తన సహచరుడిని విడిపించుకుని పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేసింది. సీసీ కెమెరా ఫుటేజీతో చిక్కిన యువకుడు బాధితురాలి ఫిర్యాదుతో ఊరుకొండ పోలీసులు అలెర్ట్ అయ్యారు. వెంటనే రంగంలోకి దిగి నిందితులను గుర్తించే పనిలోపడ్డారు. సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. వాటిల్లో దేవాలయంలో పనిచేసే యువకుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అతడిని అదుపులోకి తీసుకోని తమదైన శైలిలో ప్రశ్నించారు. దీంతో రాతంత్రా జరిగిన దారుణం బయటపడింది. అతడు ఇచ్చిన సమాచారంతో ఊరుకొండ పోలీసులు మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు సమాచారం. వీరితోపాటు చివరికి మద్యం తెచ్చిన 9వ వ్యక్తి కూడా అత్యాచారానికి పాల్పడ్డట్టు ప్రచారం జరుగుతోంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. మరోవైపు ఈ కేసును నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ లకు సవాలుగా మారింది.

# నిందితులు ఎవరైనా వదిలేది లేదు

- ఊర్కొండ సామూహిక అత్యాచార ఘటనపై అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ
- నిందితులు ఏ చెందిన వారైనా రాజకీయం చేయదలుచుకోలేదు
- జిల్లా ఎస్పీతోను ఈ సంఘటనపై మాట్లాడాను
- బాధిత యువతికి న్యాయం చేస్తాం అండగా ఉంటాం

**కల్వకుర్తి,ఊరుకొండ,మార్చ్ 31,నవభూమిన్యూస్ కల్వకుర్తిప్రతినిధి:-**ఊర్కొండ మండలంలోని పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో జరిగిన సామూహిక అత్యాచార సంఘటనలో నిందితులు ఎవరైనా వదిలేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ వారిని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీని కోరానని వెల్లడించారు. ఊర్కొండలోని ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో ఆరుగురు యువకులు ఒక వివాహిత యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే సోమవారం జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తో ఫోన్లో మాట్లాడిన అనిరుద్ రెడ్డి పవిత్ర ప్రదేశంలో ఈ దురాగతానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. అత్యాచారానికి పాల్పడిన వారు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారని తన దృష్టికి వచ్చిందని అయితే ఈ సంఘటనకు పాల్పడింది ఎవరైనాప్పటికీ తాను రాజకీయాలు చేయదలుచుకోలేదని బాధిత యువతికి న్యాయం చేయాలన్నదే తన ఉద్దేశమని చెప్పారు. ఈ సంఘటనలో బాధిత యువతికి అండగా ఉంటానని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సంఘటన నేపథ్యంలోని ఊర్కొండ పోలీసులతో కూడా మాట్లాడి ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి రాత్రి పూట బస చేసే భక్తులకు రక్షణ కల్పించాలని కోరారు. గ్రామంలోనీ యువతులు కూడా జరిగిన సంఘటన పట్ల భయాందోళనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కూడా అనిరుధ్ రెడ్డి ఆదేశించారు.



## గ్రూప్-1 ర్యాంకు సాధించిన సాహితిని సన్మానించిన..

### ముదిరాజ్ (సేవకుల) సంఘం కల్వకుర్తి తాలూకా సభ్యులు



**కల్వకుర్తి,మార్చి 31,నవభూమి:-** శనివారం వెలువడిన తెలంగాణ గ్రూప్ - 1 ఫలితాల్లో కల్వకుర్తికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మొహరిర్ వెంకటరమణ - రాజ్యలత గార్ల కూతురు లిడాక్టర్.మొహరీర్ సాహితిలి రాష్ట్రంలో 45 వ ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారి కుల సంఘం ముదిరాజ్ సేవకుల తరఫున వారి ఇంటికి వెళ్లి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సేవకుల సంఘం గౌరవాధ్యక్షులు కరెంటు రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్,కోట్ల రామకృష్ణ, ఉదయ భాస్కర్, దారమోని గణేష్,మొహరీర్ రాజేంద్ర కుమార్, కొప్పుల శ్రీను, కొత్తూరు రమేష్, శ్రీపురం శివప్రసాద్, మోహరిర్ జనార్ధన్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన యుగంధర్ రెడ్డి



**వనపర్తి మార్చి31(నవభూమి ప్రతినిధి):** పెబ్బేరు మండల నూతన ఎస్సైగా యుగంధర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించాలని వారు కోరారు. అందరికీ అందుబాటులో ఉండి పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదారులకు సమన్వయం అందిస్తూ, శాంతి భద్రతలు అందించడానికి కృషి చేస్తానని వారు తెలిపారు. అలాగే అక్రమ వ్యాపారాలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని సూచించారు. యువత చెడు ఆలోచనలకు పాల్పడవద్దని సూచించారు. యువత చెడు అలువాట్లకు బానిస కాకుండా మంచి సత్ప్రవరనతో మెలగాలన్నారు. ఆపద సమయంలో డయల్ 100 గాని పోలీసులకు గాని సమాచారం అందించాలని ఆయన తెలిపారు. సైబర్ నేరగాలతో అప్రమత్తంగా ఉండాలని ఒక ప్రకటనలో ఎస్సై యుగంధర్ రెడ్డి సూచించారు.

## జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యం

**వెల్దండ నవభూమి:-:** జ్ఞాన సమాజ నిర్మాణమే లక్ష్యంగా స్వేరో ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముందుకు సాగుతున్నారని సభ్యులు జంగిలి నిరంజన్, సీనియర్స్ దుబ్బ నాగేష్ ఎర్కొన్నారు. సోమవారం వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో భీమ్ దీక్ష ముగింపు సభ గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అక్షరం , ఆర్థికం , పెత్తనం జాతులపై భయనిర్మూలన జరిగితేనే ఆత్మగౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. మార్చి 15న నేలకొండపల్లిలో ప్రారంభమైన భీమ్ దీక్ష ఏప్రిల్ 13న తలకొండపల్లిలో ముగుస్తుందని వివరించారు. భీమ్ దీక్ష ముగింపు సభకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి భారీ ఎత్తున తరలిరావాలని, మహనీయుల కలలుగన్న ఆశయాలను సాధించుకునేందుకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. అక్షరం ,ఆర్థికం ,ఆరోగ్యమే లక్ష్యంగా స్వేరో నెట్‌వర్క్ ముందుకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో సేవ నాయకులు రామస్వామి, రాజు ,వెంకటయ్య, ప్రభాకర్, నాగయ్య, శీను, భాస్కర్, కిరణ్,నాయకులు పాల్గొన్నారు.



# వాటర్ పేరుతో అక్రమ దందాలు

- ప్రజల ప్రాణాలకు రక్షనేది
- మినరల్ వాటర్ పేరిట అక్రమ దందా
- అధికారుల తనిఖీలు శూన్యం
- ఎండలు మండుతున్నవేళ పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్లు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం కనిపించని బిఐఎస్ ప్రమాణాలు





**కల్వకుర్తి,మార్చ్ 31,నవభూమి:-** మండుచున్న ఎండలతో పట్టణాల నుండి పల్లెల వరకు మినరల్ వాటర్ వినియోగం పెరిగిపోయింది. ప్రజలు తాగే నీరు ఎంతవరకు సురక్షితమనే పరిస్థితి నెలకొంది దీనిని ఆసరాగా చేసుకుని మార్కెట్ లో మినరల్ వాటర్ పేరిట అక్రమార్కులు అక్రమ దందాలకు తెరలేపారు. ప్రతి వీధిలో ఐదు నుంచి పది వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి నాణ్యత ప్రమణాలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ప్రమాణాలను పరీక్షించాల్సిన అధికారులు నిద్రవస్తాలో జోకుతున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అపరిశుభ్రంగా ఉన్న ప్లాస్టిక్ ట్యాంకుల్లో నీటిని నిలిపి సరఫరా చేస్తున్న వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ఎండలు మండుతున్న వేళ పట్టణాలు,పల్లెల్లో నీటి శుద్ధి పేరిట విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్ల దందాలు మొదలయ్యాయి. ప్రజలు త్రాగేనీటి నాణ్యతను పరిశీలించాల్సిన అధికారుల నిఘా లేకపోవడంతో వాటర్ ప్లాంట్ నిర్వాహకుల అక్రమాలు అధికమైన్నాయి. ప్లాంట్ యజమాన్యులు బ్యూర్ ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) నిబంధనలు పాటించకుంనే మినరల్ వాటర్ పేరుతో మాయాజాలం చేస్తూ అపరిశుభ్రమైన నీటిని విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే నీటి వ్యాపారానికి కళ్ళెం వేయాల్సిన స్థానిక సంస్థలు, ఫుడ్ సేఫ్టీ తనిఖీ అధికారుల జాడేలేదు. పట్టణాలు, గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్స్ పుట్టగొడుగుల పిలుస్తున్నా అధికారుల కంటికి కనబడడం లేదంటే వారి పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఏప్రిల్ మే మాసాలలో త్రాగునీటి వినియోగం అధికంగా ఉండనుండగా ఇప్పటి నుంచే అధికారుల తనిఖీలు మినరల్ వాటర్ పేరిట సాగుతున్న అక్రమ దందాలకు కళ్ళెం వేసి ప్రజా ఆరోగ్యానికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పాటించని నిబంధన నిబంధనల ప్రకారం వాటర్ ప్లాంట్ లలో ఎయిర్ కండిషనర్ తో పాటు కెమికల్ ల్యాబ్, మైక్రో బయాలజీ ల్యాబ్, ఫిల్లింగ్ గది, డి ఐ ఎస్ నిబంధనలకు అనుగుణంగా ప్లాంట్ అంతా స్టెయిన్ లెస స్టీల్ తో ఉండాలి. ఇవే కాకుండా అధికారులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆయా ప్లాంట్లలో నీటి నమూనాలను సేకరించి పలు రకాల పరీక్షలు నిర్వహించాలి. సంతృప్తికరంగా ఉంటేనే లైసెన్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ప్లాంట్ నిర్వహణతో పాటు ప్యాకెట్లు, బాటిళ్లకు ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అధికారులు ఇవేమీ పట్టించుకోకపోవడం గమనార్ధం వాటర్ ప్లాంట్ల తనిఖీ లేవి బోరు నీటిని ట్యాంకుల్లోకి పంపి క్లోరినేషన్ చేయాలి. కొంత సమయం తర్వాత సాండ్ ఫిల్టర్ లో శుభ్రం చేయాలి. మినరల్స్ ను జత చేసి ఓజోనైజేన్ జలపాలి. అల్ట్రా వయొలేట్ రేడియేషన్ ద్వారా శుద్ధి చేసిన నమూనాలు తీయాలి. వాటిని మైక్రోబయాలజీ కెమిస్ట్రీ ప్రయోగశాలలో పరీక్షించాలి ఆ తర్వాత క్యాన్ లోకి, బాటిల్ లోకి తీసుకోవాలి. ప్రమాణాలను పాటించని ప్లాంట్ల పై 1954 చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలి. మూడు నెలలకు ఒకసారి ప్లాంట్లను తనిఖీ చేసి గుర్తింపు లేని వాటిని రద్దు చేయాల్సి ఉంది కానీ ఫుడ్ ఇన్స్పెక్టర్ మున్సిపల్,గ్రామ పంచాయతీ అధికారులు ఎక్కడ కూడా ఈ ప్రమాణాలను పరిశీలించిన దాఖలాలు లేవు. త్రాగేనీరు తియ్యగా రుచిగా ఉంటే చాలా...రంగులేని నీరు కాస్త తీయగా ఉంటే చాలనే ఉద్దేశంతో మినరల్ వాటర్ ప్లాంట్లను నడిపిస్తున్నారు నిబంధనల మేరకు నీటిని శుద్ధి చేయకుండానే అమ్మకాలు చేస్తున్నారు. బాటిల్ నీటిని కొన్న రెండు రోజుల్లోనే అందులో చిన్న చిన్న క్రీములు తయారవుతున్నాయి. ఈ నీటిని త్రాగడం ద్వారా అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నాయని వైద్య నిపుణులు చెప్తున్నారు కలరా, టైఫాయిడ్, చర్మవ్యాధులతో పాటు అనేక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉందంటున్నారు. నిర్వహణ లోపంతో మిషన్ భగీరథ మీరు కూడా కలుషితమే ప్రజల దాహాన్ని తీర్చే ప్రధాన లక్ష్యంతో అన్ని రకాల పరీక్షల తరవాత పంపిణీ చేస్తున్న మిషన్ భగీరథ నీరు కూడా నిర్వహణ లోపంతో కలుషితమవుతుందనే వార్తలు గుప్పుమంటున్నాయి. మిషన్ భగీరథ నీరు పైపులు పగలడంతో నీరు కలుషితం అవుతున్న సంఘటనలు నిత్య కృత్యమైనాయి. అలాగే నీటి రంగు మారడం, వాసన రావడం వంటి సమస్యలతో ప్రజలు మినరల్ వాటర్ ప్లాంట్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇంక స్థానికంగా వెలసిన మినరల్ వాటర్ ప్లాంట్లలో శుద్ధి చేస్తున్న నీటిని అధికారులు పరీక్షించారా లేదో తెలుసుకోండి. అధికారులు సర్టిఫైడ్ చేసిన మినరల్ వాటర్ ప్లాంట్స్ లో నీరు తాగడం అనుకూలమైనది. అయితే త్రాగునీటి వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలి లేదంటే అనారోగ్యానికి గురికావలసి ఉంటుంది. వాటర్ ప్లాంట్ల పై పర్యవేక్షణ పెంచాలి సిద్ది పేరుతో వ్యాపారం సాగిస్తున్న వాటర్ ప్లాంట్లను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు ఒక్కసారైనా తనిఖీలు చేసిన పాపాన పోలేదు. మినరల్ వాటర్ బాటిల్స్ నీటితో రెండు మూడు రోజులు ఉంచితే నాచు పురుగులు ఏర్పడుతున్నాయి. గ్రామాలలో ఇష్టానుసారంగా ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వాటర్ ప్లాంట్ లపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చే అందుకు సురక్షితమైన నీటిని అందించేలా అధికారులు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం పై నవభూమిన్యూస్ ప్రతినిధి ఫుడ్ కమిషన్ చైర్మన్ కి చరవాణి ద్వారా వివరణ అడగగా స్పందిస్తూ ఎలాంటి పర్మిషన్ లేని, నాణ్యత ప్రామాణాలు పాటించని అలాంటి ప్లాంట్ల పై చర్యలు తీసుకుంటామని గుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.

# వక్ఫ్ భూములపై కేంద్ర ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి

**వెల్దండ నవభూమి:-:** కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఆస్తులపై అనుసరిస్తున్న విధానం సరైనది కాదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మొహమ్మద్ సాదిక్ అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నేషనల్ మైనారిటీ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు రంజాన్ వేడుకల్లో ముస్లిములు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి అమలయితే ముస్లిములకు సంబంధించిన ఆస్తులు, భూములు, శ్మశానవాటికలు, మొదలైన వాటిపై కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తుందని ఆరోపించారు. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ముస్లిములంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. తమకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజు గౌడ్, సత్తూర్ నారాయణ గౌడ్, మురళీధర్ గౌడ్, మైనార్టీ నాయకులు అబూబకర్, ఖదీర్ పాల్గొన్నారు. వెల్దండలో ..కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ముస్లిం నాయకుడు ఎండీ గౌసుద్దీన్, ఎండీ దస్తగిరి, ఎండీ బాసిద్ పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా వెల్దండ మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లిం నాయకులు రంజాన్ ప్రార్థన సమయంలో ఈద్గాల వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంటులో బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రహీం, గౌస్దిన్, రావుఫ్, బాసిద్, కాజా, దస్తగిరి, జమీర్, జాంగిర్, షఫీ సలీం, వహీద్, సమీర్ తదితరులు ఉన్నారు.

